# పద్మభూషణ్ డా,, బోయి భీమన్నగారి వర్థంతి







Instrumentation Facility


Instrumentation Facility


Content Generation Studio (LMS)
Instrumentation Facility
KAKINADA


Content Generation Studio (LMS)
Instrumentation Facility

# కాలాతీతుడు బోయి భీమన్న

**కాకినాడ నగరం:** బోయి భీమన్న తన సాహిత్యం ద్వారా కాలాతీతుల య్యారని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఆచార్యుడు తరపట్ల సత్యనారా యణ అన్నారు. స్థానిక పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం(అరసం), పీఆర్ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో భీమన్న వర్ధంతి సభ నిర్వహించారు. సత్యనారాయణ మాట్లాడుతూ సమాజ అభ్యుదయం, దళిత ఉన్నతిని ఉద్దేశించి భీమన్న ఎన్నో రచనలు చేశారన్నారు. అరసం జిల్లా అధ్యక్షుడు పి. సుబ్బరాజు, సాహి తీవేత్తలు డా. కత్తిమండ ప్రతాప్, డా. బీవీవీ సత్యనారాయణ, డా. నల్లా నర సింహమూర్తి, బాలార్జున సత్యనారాయణ, డా. బి. హరిప్రసాద్, డా. అరుణ, అద్దేపల్లి జ్యోతి, వేదుల శిరీష, చింతపల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

eenadu

ఆంధ్రప్రభ

# సమాజాభ్యుదయానికి బాటలు బోయి భీమన్న రచనలు

## తరపట్ల

**కాకినాడ కల్చరల్, ఆంధ్రప్రభ :** బోయి భీమన్న తన సాహిత్యం ద్వారా కాలాతీతులయ్యారని ఆయన సాహిత్యం నాటికి నేటికి అజరామరమని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయ ఆచార్యులు తరపట్ల సత్యనారాయణ అన్నారు.స్థానిక పి.ఆర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం పి.ఆర్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో పద్మభూషణ్ డాక్టర్ బోయి భీమన్న వర్ధంతి సభకు తరపట్ల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బోయి భీమన్న సాహిత్యంలో దాదాపు అన్ని ప్రక్రియలను స జించారని సమాజ అభ్యుదయం కోసం దళిత ఉన్నతిని ఉద్దేశించి ఆయన పలు రచనలు చేశారని పాలేరు నాటకం అనేకమంది దళితులు విద్యావంతులు కావడానికి దోహద పడిందని పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన అరసం కాకినాడ జిల్లా శాఖ అధ్యక్షులు పి. సుబ్బరాజు మాట్లాడుతూ బోయి భీమన్న సాహిత్యాన్ని నేటితరం అధ్యయనం చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. పీ.ఆర్. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.వి. తిరుపాణ్యం మాట్లాడుతూ తనవంటి ఎందరో బోయి భీమన్న సాహిత్య ప్రభావంతో విద్యవంతులయ్యారని వివరించారు. అరసం కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. పద్మజవాణి మాట్లాడుతూ బోయి భీమన్న వంటి సాహిత్య వేత్తలు నేటి సమాజానికి ఎంతో అవసరమన్నారు. ప్రముఖ



సాహితీవేత్తలు డాక్టర్ కత్తిమండ ప్రతాప్, డాక్టర్ బి వి సత్యనారాయణ, డాక్టర్ నల్లా నరసింహమూర్తి, బాలార్జున సత్యనారాయణ, పి.ఆర్. కళాశాల హిందీ శాఖాధిపతి డాక్టర్ బి హరిప్రసాద్, అరసం కోశాధికారి అద్దేపల్లి జ్యోతి, వేదుల శిరీష, చింతపల్లి సుబ్బారావు, పి.ఆర్. కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ అరుణ, బోయి భీమన్న సాహిత్య సేవను కొనియాడారు. బోయి భీమన్న సాహిత్యం పై నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు సాహితీప్రియులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.